నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

శనివారం 21 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 21, 2023 | NIRMAL | పేజీలు PAGES : 12




## అగ్రవర్ణ పేదలకూ గురుకులాలు

..2లో

- నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ పాఠశాల
- మ్యానిఫెస్టోలో పొందుపరిచిన బీఆర్ఎస్
- మళ్లీ అధికారంలోకి రాగానే ఏర్పాటు చేస్తామని హామీ
- సర్వత్రా హర్షం

**అగ్రవర్ణాల్లోని పేదలకు** కూడా గురుకులాలను ఏర్పాటు చేస్తామని బీఆర్ఎస్ ప్రకటించింది. తాజాగా ప్రకటించిన మ్యానిఫెస్టోలో ఈ అంశం చేర్చగా, మరికొంతమంది విద్యార్థులకు లబ్ధి చేకూరనున్నది. రాష్ట్రంలో పేదింటి పిల్లల చదువులకు ప్రభుత్వం ఇప్పటికే చేయూతనందిస్తున్నది. రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసి వారి విద్యాభ్యాసానికి అన్ని వసతులు కల్పిస్తున్నది. ఆదిలాబాద్ జిల్లాలో ఆరు మహాత్మా జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ విద్యాలయాలు ఉండగా, వీటిల్లో 3320 మంది చదువుతున్నారు. ఇప్పుడు అగ్రవర్ణాల్లోని పేదలకు కూడా అవకాశం దక్కనుండగా, మరికొన్ని పాఠశాలలు ఏర్పాటయ్యే చాన్స్ ఉంది.

*- ఆదిలాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ)*



## కొత్త ఓటర్ల నమోదుకు మరో అవకాశం

IV

- ఈ నెల 31 వరకు గడువు పొడిగింపు
- నిర్మల్‌లో ఇప్పటికే 7,11,190 మంది
- మరింత పెరగనున్న ఓటర్లు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రేషన్ లబ్ధిదారులు**

| | |
|---|---|
| మంచిర్యాల | 2,19,403 |
| నిర్మల్ | 2,08,312 |
| ఆదిలాబాద్ | 1,91,889 |
| ఆసిఫాబాద్ | 1,26,922 |



# గరీబోనికి సన్నన్నం

**రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి నిర్ణయం**

- మ్యానిఫెస్టోలో విప్లవాత్మక హామీ ఇచ్చిన బీఆర్ఎస్
- అక్రమ దందా, రీ సైక్లింగ్‌కు చెక్
- ఉమ్మడి జిల్లాలో 7.46 లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- సర్కారు నిర్ణయంపై సర్వత్రా హర్షం

..2లో

**అన్ని వర్గాల సంక్షేమమే** ధ్యేయంగా పాలన సాగిస్తున్న రాష్ట్ర సర్కారు, ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టోలో మరో విప్లవాత్మక హామీనిచ్చింది. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే తెల్ల రేషన్‌కార్డులున్న కుటుంబాలన్నింటికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రకటించింది. ఇప్పటికే గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో సన్నన్నం పెడుతుండగా, తాజా నిర్ణయంతో గరీబోనికి కడుపునిండా భోజనం అందనున్నది. ఉమ్మడి జిల్లాలో 7.46 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరే అవకాశముండగా, సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.

*- మంచిర్యాల, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

### ఇక దుకాండ్ల సన్నబియ్యం కొన..



నేను, నాభర్త శంకర్ బుర్కపల్లిల మూడెకరాల్లో పోడు ఎవుసం చేసుకుంటున్నం. సీఎం కేసీఆర్ సారు మాకు పోడు పట్టాలు ఇచ్చిండ్రు. దీనికి రైతుబంధు కూడా ఇస్తమన్నరు. ఇగ మా రేషను కార్డుల నేను, నా భర్త, మా బిడ్డ పేరు ఉన్నది. ఇంకో ఇద్దరు చిన్న పిల్లలు, ఆల్ల పేర్లు రాలేదు. ముగ్గురికి నెలకు 18 కిలోల బియ్యం అస్తున్నది. ఇపుడు సీఎం కేసీఆర్ సారు కార్డు ఉన్నోళ్లకు సన్నబియ్యం ఇస్తమన్నరు. పిలగాండ్లు, సుట్టాల కోసం నెలకు ఐదారు కిలోలు దుకాండ్ల నుంచి రూ 50 తోని సన్నటి బియ్యం తెస్తుంటిమి. ఇప్పుడా బాధ ఉండదు. **-దుర్వ రత్నమాల, బుర్కపల్లి ,భీంపూర్ మండలం**



దిలావర్‌పూర్: సిర్గాపూర్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు



కడెం: మద్దిపడగలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్

## బీఆర్ఎస్‌కు నీరా‘జనం’

**ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థులు**

- గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ ప్రచారం ..
- పథకాలు, మ్యానిఫెస్టోపై విస్తృత చర్చ
- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- ఆయా నియోజకవర్గాల్లో ఐకేరెడ్డి, జోగు రామన్న, అనిల్ జాదవ్, విఠల్ రెడ్డి, జాన్సన్ నాయక్ పర్యటన

..8లో

**బీఆర్ఎస్** అభ్యర్థులు ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. గతంలో అమలు చేసిన పథకాలతో పాటు పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో శుక్రవారం అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జోగు రామన్న, విఠల్‌రెడ్డి, అనిల్ జాదవ్, జాన్సన్ నాయక్ ప్రచారం నిర్వహించారు. గ్రామల్లో ప్రజలు వారికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీలు, ఘన సన్మానాలతో హోరెత్తించారు. పలు పార్టీల నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ గెలుపునకు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



బీఆర్ఎస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్



భైంసా: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



బేల నుంచి సదల్‌పూర్ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగురామన్న